అనంతమ్మకు ఎమ్మెల్యే నివాళి

టేకులపల్లి, మే 28: టేకులపల్లి గ్రామానికి చెందిన తోటకూరి అనంతమ్మ మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య అనంతమ్మ మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఖాజామొహిద్దీన్‌కు నివాళి..

చంద్రుగొండ, మే 28: చంద్రుగొండ గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు మహ్మద్ ఖాజామొహిద్దిన్(80) మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని మృతుడి స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, సాబీర్‌పాషా, కేశవులు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, మల్లేష్, మేడా మోహన్‌రావు ఉన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

చర్ల, మే 28: జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకున్నది. శివలింగాపురం గ్రామానికి చెందిన పొడియం కన్నయ్య (48) చర్ల నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వెళ్తుండగా దండుపేట సమీపంలో ఎదురుగా వస్తున్న భద్రాచలం డిపోనకు చెందిన ఏపీ 29 జెడ్ 2378 బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కన్నయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

కోదండరామయ్యకు నివాళి..

చుంచుపల్లి, మే 28 : సింగరేణి సంస్థలో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన కోదండరామయ్య(84) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాధవరావు, నాగేశ్వరరావు,కె.నాగేశ్వరరావు, సురేష్ కుమార్, శివరామకృష్ణ, నారాయణ, ధర్మారావు, రాజేంద్రప్రసాద్, విజయ మోహన్, కామేశ్వరరావు, జానకీరావు, గురుమూర్తి, రాములు, సుబ్బారావు, రాఘవరావు, తిరుపతిరెడ్డి ఉన్నారు.

జూన్ 5 నాటికి దుస్తులు సిద్ధం కావాలి

కలెక్టర్ ప్రియాంక ఆల

బూర్గంపహాడ్, మే 28: ఏకరూప దుస్తుల తయారీని జూన్ 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ మండలంలో కుట్టు కేంద్రాలను, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. మండలంలోని మోరంపల్లిబంజర్ అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుద్ధీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడగ్గా తమకు అందిన నివేదికలో విద్యుద్ధీకరణ పనులు లేనందున చేప్పటలేదని అధికారులు తెలిపారు. విద్యుద్ధీకరణ పనులు నివేదికలో చేర్చకపోవడంపై ఎంపీడీవో, ఎంఈవో, మండల అసిస్టెంట్ ఇంజినీర్లు ఏం చేశారని రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఐకేపీ ఏపీఎం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో..

అశ్వారావుపేట, మే 28: పాఠశాలల పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ త్వరగా కుట్టాలని ఎంపీడీవో జీ శ్రీనివాసరావు మహిళా సంఘాలకు సూచించారు. మంగళవారం స్థానిక సెర్ప్ కార్యాలయంలో యూనిఫాం కుట్టు కేంద్రాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల కొలతల ఆధారంగానే యూనిఫామ్స్ కుట్టాలని చెప్పారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆయన వెంట సెర్ప్ ఏపీఎం వెంకటేశ్వర్‌రెడ్డి, సీఆర్పీలు, సీసీలు ఉన్నారు.

ములకలపల్లిలో కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విద్యాచందన

ఏకరూప దుస్తుల తయారీని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

ములకలపల్లిలో..

ములకలపల్లి, మే 28: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ సకాలంలో అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన అన్నారు. మంగళవారం ములకలపల్లిలో స్కూల్ యూనిఫామ్స్ కుట్టే కుట్టుమిషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నిబంధనలు , కొలతల ప్రకారం నిర్ణీత సమయంలో కుట్టి ఇవ్వాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో భారతి ఉన్నారు.

కిష్టారం ఓసీని సందర్శించిన డైరెక్టర్

మాట్లాడుతున్న డైరెక్టర్ తరుణ్ కత్తుల

రామవరం, మే 28 : సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లిలోని కిష్టారం ఓసీని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ తరుణ్ కత్తుల మంగళవారం సందర్శించారు. కిష్టారం ఓసీలో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కండీషన్స్ గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎన్విరాన్‌మెంట్ కండీషన్స్‌ను పరిశీలించారు. సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్విరాన్‌మెంట్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు, ఎన్విరాన్‌మెంట్ జీఎం జేవీఎల్ గణపతి, కిష్టారం ఓసీ పీవో నరసింహారావు, కొత్తగూడెం ఎన్విరాన్‌మెంట్ మేనేజర్ సత్యనారాయణ, కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నుంచి రవికిరణ్ శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

మోసం చేసిన వ్యక్తుల అరెస్టు

చుంచుపల్లి, మే 28 : గ్రూప్-2, సింగరేణి, ఇతర ప్రభుత్వశాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఉద్యోగులను బదిలీ చేయిస్తామని మాయమాటలు చెప్పి రూ.కోట్లు వసూలు చేసిన వ్యక్తులను చుంచుపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వరంగల్ జిల్లా రంగశాయిపేటకు చెందిన దాసు హరికిషన్ హైదరాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ డిపార్ట్‌మెంట్‌లో డీఈగా పని చేస్తున్నానని నమ్మించి నిరుద్యోగులన్ని మోసం చేశాడు. హరికిషన్ తనకు పరిచయమైన రుహత్‌బేగ్, భీమవరం శ్రీనివాస్‌తో కలిసి రూ.4 కోట్ల వరకు వసూలు చేసినట్లు చుంచుపల్లి పోలీసుల విచారణలో తేలింది. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను మంగళవారం చుంచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండా వినోద్‌కుమార్ ఇంట్లో అదుపులోకి తీసుకున్నట్లు సీఐ రాయల వెంకటేశ్వర్లు తెలిపారు.

అంతర్‌జిల్లా దొంగల అరెస్ట్

రూ.6.90 లక్షల విలువైన బంగారు వెండి ఆభరణాలు రికవరీ

వివరాలు తెలిపిన మణుగూరు సీఐ సతీశ్

మణుగూరు టౌన్, మే 28: పలు చోట్ల చోరీలకు పాల్పడుతున్న దొంగలను మణుగూరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.6.90 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, బైక్, లాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. సీఐ సతీశ్, ఎస్ఐ మేడ ప్రసాద్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం హనుమాన్ ఆలయం వద్ద ఎస్ఐ రాజేశ్ తనిఖీలు చేస్తుండగా పల్సర్ బైక్‌పై వస్తున్న దొరిశెట్టి స్వామి, నిరంజన్ అనుమానాస్పదంగా ప్రవర్తించగా, అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో మణుగూరు, భద్రాచలం ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడి గత సంవత్సరం డిసెంబర్‌లో జైలుకు వెళ్లి ఈ నెల 7న బెయిల్‌పై వచ్చి మణుగూరు పీవీకాలనీ, కొత్తగూడెం ఏరియాలలో దొంగతనాలకు పాల్పడ్డారు. భద్రాచలంలోని బానోత్ మోహన్‌కు విక్రయించగా, ఇతని వద్ద నుంచి 9 తులాల బంగారం, 10 తులాల వెండి సామన్లు, పల్సర్ బైక్‌తో పాటు, లాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. మోహన్, నిరంజన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. స్వామి నిరంజన్‌పై మొత్తం 14 దొంగతనం కేసులు నమోదయ్యాయని, బెయిల్‌పై బయట తిరుగుతూ మళ్లీ చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు.

దొంగలను, రికవరీ చేసిన సొత్తును చూపుతున్న సీఐ

గోదావరిలో వ్యక్తి గల్లంతు

సారపాక, మే 28: గోదావరిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి వ్యక్తి గల్లంతైన ఘటన మండల పరిధిలోని ఇరవెండి పంపుహౌస్ సమీపంలో మంగళవారం ఉదయం చోటు చేసుకున్నది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండలం తూరుబాక పంచాయతీ రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఎర్రబోలు కోటిరెడ్డి (30) అశ్వాపురం మండలం రామచంద్రాపురంలో ఉన్న తన సోదరి ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చాడు. తిరిగి మంగళవారం ఉదయం గోదావరిలో ఈత కొట్టేందుకు దిగాడు. లోతు ఎక్కువగా ఉండడంతో ప్రమాదవశాత్తు మునిగినట్లు పోలీసులు తెలిపారు. ఈతకు దిగడానికి ముందు కుటుంబసభ్యులు ఫోన్ చేయగా ఈతకు వెళుతున్నానని చెప్పడంతో ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు నది సమీపానికి వచ్చి చూడగా చెప్పులు, సెల్‌ఫోన్ ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై సుమన్ తన సిబ్బందితో అక్కడకు చేరుకుని కుటుంబసభ్యుల ద్వారా నాటుపడవలో గాలించినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. గల్లంతైన కోటిరెడ్డికి భార్య గీత, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మంగళవారం రాత్రి వరకూ కోటిరెడ్డి ఆచూకీ లభించలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాటు పడవతో గాలిస్తున్న కుటుంబసభ్యులు

వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, మే 28 (నమస్తే తెలంగాణ) : క్షతగాత్రులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని కలెక్టర్ ప్రియాంక ఆల హెచ్చరించారు. ఆదివారం పినపాక పట్టినగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హర్సవర్ధన్(14)కు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అందించిన వైద్యం గురించి కలెక్టర్ ఆరా తీశారు. జీహెచ్‌సీసీ సూపరింటెండెంట్ రాధామోహన్‌ను మంగళవారం వివరణ అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే వైద్యం అందించాలని ఆదేశించారు. మెరుగైన వైద్యం కోసం అని క్షతగాత్రులను వేరొకచోటుకు పంపిస్తున్నారని, అలా చేయడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉంటుందని అన్నారు. సమావేశంలో ఆర్ఎంవో పుష్పలత, డ్యూటీ డాక్టర్లు పాల్గొన్నారు.

రైతుసంఘం ఆధ్వర్యంలో వినతి

లక్ష్మీదేవిపల్లి, మే 28 : అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోత్ రామచంద్రు మాట్లాడుతూ... రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. నకిలీ విత్తనాల బారి నుంచి రైతులను కాపాడాలని, 50శాతం సబ్సిడీపై అన్నిరకాల వ్యవసాయ పనిముట్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో బాడిస పాపారావు, నరసింహారావు, రాములు, వజ్జ దూలయ్య, వజ్జ బుచ్చయ్య, రాములు, రాజు, లింగాల వీరభద్రం, తోటకూరి నరేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

లక్ష్మీదేవిపల్లి, మే 28 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం బుధవారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ హేమచంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పవర్‌హౌస్ బస్తీ, ప్యూన్‌బస్తీ, గంగా హుస్సేన్ బస్తీ, ఎస్‌సీబీ నగర్, గరిమెళ్లపాడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, మే 28: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు నిత్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజలు జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

పట్టభద్రుల ఎన్నికలో గెలుపు బీఆర్ఎస్‌దే..

మాట్లాడుతున్న మానె రామకృష్ణ

భద్రాచలం, మే 28: పట్టభద్రుల ఉప ఎన్నికలో గెలుపు బీఆర్ఎస్‌దేనని, బీఆర్ఎస్ అభ్యర్థిని ఆదరించిన ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు మానె రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. మంగవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విరక్తి వచ్చిందని, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో రాకేష్‌రెడ్డి గెలుపు నల్లేరుపై నడకేనని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు ఆకోజు సునీల్‌కుమార్, కోలా రాజు, దానియేలు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషి చేయాలి

భద్రాచలం, మే 28: పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రతి ఒక్కరూ పాస్ అయ్యేలా గిరజన సంక్షేమ శాఖ డీడీలు ప్రత్యేక కృషి చేయాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మూడేళ్లుగా పది/ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా కంప్యూటర్, సెల్‌ఫోన్ రిపేరింగ్, ఎలక్ట్రీషియన్, ఫొటోగ్రఫీ, డ్రైవింగ్, బ్యూటిషియన్, హోటల్ మేనేజ్‌మెంట్, ఇతర నైపుణ్యాలతో శిక్షణ ఇస్తున్నామన్నారు. 8143840906, 6302608905 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

రైతులకు రసీదులు ఇవ్వాలి

విత్తన దుకాణంలో తనిఖీలు చేస్తున్న వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులు

అశ్వారావుపేట, మే 28: విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనేటప్పుడు దుకాణ యజమానులు రైతులకు కచ్చితంగా రసీదులు ఇవ్వాల్సిందేనని మండల వ్యవసాయాధికారి వై నవీన్, ఎస్సై శ్రీరాముల శ్రీనులు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో వారు తనిఖీలు చేపట్టారు. ధరల పట్టికను దుకాణాల ఎదుట ప్రదర్శించాలని, అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

అశ్వారావుపేట, మే 28: ప్రజల అత్యవసర సేవలు అందించేలా వాహనాలను అందుబాటులో ఉంచాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని 102,108,1862 వాహన సిబ్బందికి ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ ప్రాజెక్టు మేనేజర్ భూమా నాగేందర్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వాహనాలను తనిఖీ చేసి మాట్లాడారు. నిర్వాహణ తీరు, అందించిన సేవల వివరాలను వాహన పైలెట్లు రాము, అన్వర్, ధర్మరాజు, రవిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వెటర్నరీ వైద్యులు డాక్టర్ .రాహుల్ కుమార్, ఈఎంఈ దుర్గా ప్రసాద్ ఉన్నారు.

ప్రభుత్వం హామీలు వెంటనే అమలు చేయాలి

టేకులపల్లి, మే 28: అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం టేకులపల్లిలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ, వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాంమూర్తి, పోమ్మయ్య, రామచంద్రు, క్రాంతికుమార్, సురేందర్, బానోత్ రాంసింగ్, అజ్మీర భద్యనాయక్ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

లక్ష్మీదేవిపల్లి, మే 28 : బీజేపీ రౌడీమూకల దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా రమేశ్, కొంపెల్లి వీరయ్యను మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు పరామర్శించారు. మంగళవారం హమాలీకాలనీలో ఉన్నవారిని కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు బీజేపీ రౌడీలపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో పూనెం శ్రీనివాస్, అనూష, భూక్యా పద్మ, పూనెం సంధ్య, చింతా సుజాత, సేవ, పడిగ వెంకన్న, తాటి బాలకృష్ణ, దయ్యల సమ్మయ్య ఉన్నారు.

వేధింపుల కేసు నమోదు

అశ్వారావుపేట, మే 28: అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తిపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణానికి చెందిన చింత నాగశ్రీ స్వర్ణభారతికి 14 ఏళ్ల క్రితం ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లు మండలం కలవలపల్లి గ్రామానికి చెందిన నాగ దుర్గా ప్రసాద్‌లో వివాహమైంది. ఆమెకు ముగ్గురు సంతానం. కొంతకాలంగా భర్త అదనపు కట్నం కోసం నాగశ్రీని వేధింపులకు గురి చేస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపారు.

CHANGE OF NAME

The general public are hereby informed that the name of **Anubose Institute of Technology** has changed as **"ANUBOSE INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN'S"**

Sd/- **The Secretary**
Anubose Institute Of Technology

సారా తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

పర్ణశాల, మే 28: దుమ్ముగూడెం మండలం సుగుణాపురం గ్రామం అటవీ ప్రాంతంలో సారా తయారీ స్థావరాలపై సీఐ అశోక్, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు మంగళవారం దాడులు జరిపారు. సుమారు 2500 లీటర్ల బెల్లం పానకం, 60 లీటర్ల సారా, పది ప్లాస్టిక్ డ్రమ్ములను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించే 15 ప్లాస్టిక్ డ్రమ్ములను, స్టీల్ బిందెలని, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్సై కేశవ్, పోలీస్ సిబ్బంది, కొత్తగూడెం స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1).TS28TA5867 - TATA ACE GOLD DIESEL BS6 - 2021.
2).TS28TA9740- MAHINDRA JEETO PLUS BS6 - 2022.
3).TS28TA9233 - BAJAJ RE DIESEL BS 6- 2022
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PASSPORT LOST
I, **Mandapati Sita Maha Lakshmi,** W/o.Mandapati Venkata Reddy, R/o. H.No. 2-185/2, Marlapadu Village Vemsoor Mandal, Khammam Dist, that while I went to Marlapadu to Sathupally for Passport Renewal purpose by bike along with lost my passport **(No: K3141436)** Those who found it please inform to below Number.
Cell:9949285896

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సింగరేణి బోర్డు మెడికల్‌పై విచారణ

కొత్తగూడెం సింగరేణి, మే 28 : సింగరేణి సంస్థలో జరిగిన బోర్డు మెడికల్‌పై అవినీతి, ఆరోపణలు వెల్లువెత్తిన విషయంపై సంస్థ సీఎండీ బలరాం ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం కొత్తగూడెం రీజియన్ పరిధిలోని ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాలు, కార్పొరేట్‌లో ఏసీబీ అధికారులు విచారణ జరిపినట్లు తెలిసింది. బోర్డు మెడికల్‌లో అన్‌ఫిట్ అయిన కార్మికులు, కాని కార్మికులను పిలిపించి విచారించారు. అనంతరం ప్రధాన ఆస్పత్రిలో రికార్డులను తనిఖీ చేసినట్లు తెలిసింది. సంస్థ వ్యాప్తంగా ఈ విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

రాజశేఖర్ మృతికి నివాళి

అశ్వాపురం, మే 28: మండల పరిధిలోని పాములపల్లి గ్రామానికి చెందిన కుంజా రాజశేఖర్ సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మంగళవారం పాములపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి రాజశేఖర్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు ఉన్నారు.

సబ్సిడీపై రైతులకు జీలుగు విత్తనాలు

చర్ల, మే 28: రైతులకు సబ్సిడీపై జీలుగు(పచ్చిరొట్టఎరువు) విత్తనాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి శివరామప్రసాద్ మంగళవారం తెలిపారు. చర్ల పీఏసీఎస్‌లో 24.90 క్వింటాళ్లు, సత్యనారాయణపురం పీఎసీఎస్‌లో 30.90 క్వింటాళ్లు అందుబాటులో ఉంచామని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీలుగు విత్తనాలు అందిస్తున్న సొసైటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి

నేడు పట్టిరొట్ట విత్తనాల పంపిణీ..

చంద్రుగొండ, మే 28: ప్రభుత్వం నుంచి రాయితీపై వచ్చిన పచ్చిరొట్ట విత్తనాల ప్యాకెట్లను బుధవారం నుంచి రైతులకు అందజేస్తామని గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30కిలోల బ్యాగ్ ధర రూ.1116లు అన్నారు. విత్తనాల కోసం రైతులు తమ వెంట పట్టదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకొచ్చి, ఏఈవోకు ఇచ్చి కూపన్లు తీసుకోవాలన్నారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, మే 28 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాలను బుధవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు సొసైటీ కార్యదర్శి పండ్ల సారయ్య తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు జిలుగలు 60శాతం సబ్సిడీపై రైతులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సు తీసుకురావాలని సూచించారు.

అందుబాటులో జీలుగు విత్తనాలు

దుమ్ముగూడెం, మే 28: దుమ్ముగూడెం సొసైటీ కార్యాలయంలో జీలుగు విత్తనాల కొనుగోళ్లను సొసైటీ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీలుగులు 30 కిలోల బస్తా ధర రూ.2790 ఉండగా సబ్సిడీపై రూ.1116 చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. కడాలి లోకేష్, వర్సా రామకృష్ణ, జుంజూరి నర్సింహారావు, సంఘ సీఈవో ముత్తయ్య పాల్గొన